సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన నారాస్త్రం

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 133 | గురువారం, 18 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4

సంక్షేమంలో మనమే
నంబర్ వన్

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం
- జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్తూపనికి నివాళులు

2

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ ఐలయ్య ముఖ్యఅతిథిగా విచ్చేయగా... ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్న లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుంచి ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించారు.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నీలదీయాలని సీపీఎం జాతీయ కార్యదర్శి ఎం.ఏ బేబీ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరుల సంస్మరణ ఉత్సవాల ముగింపు సభకు బేబీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మన చరిత్రను వక్రీకరిస్తున్నరు

- సీపీఎం జాతీయ కార్యదర్శి బేబీ

అమరుల స్మరణలో..

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆ నాటి నైజం రజాకార్ల తో విరోచిత పోరాటం చేసి అమరులైన వీరబైరాన్ పల్లి అమరవీరులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరు కాగా, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరి కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు

4

సంక్షేమంలో మనమే నంబర్ వన్

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
- **ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం**
- **జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్తూపనికి నివాళులు**

జనగామ, మన చౌరాస్తా : సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ ఐలయ్య ముఖ్యఅతిథిగా విచ్చేయగా... ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్ లోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుంచి ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. అనంతరం విప్ జిల్లాలోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిపై సందేశం ద్వారా వివరించారు. వేడుకల అనంతరం అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని, స్వచ్ఛతా హి సేవ 2025 లో భాగంగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్ లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీ ఫొటోలు దిగి స్వచ్ఛతాయే మన నినాదం ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

హనుమకొండలో మంత్రి పొంగులేటి

హనుమకొండ, మన చౌరాస్తా : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అదాలత్ కూడలిలో తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద నుండి హనుమకొండ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులు, ప్రజా పాలన, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రసంగించారు. కాగా అంతకుముందు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించగా కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ. అజీజ్ ఖాన్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్, మన చౌరాస్తా : వరంగల్ ఓసిటీ ఎదురుగా ఉన్న ఐడీఓసీ మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు. అంత కుముందు "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐడిఓసీలో మంత్రి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో..

హనుకొండ, మన చౌరాస్తా : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం 2024 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, రవి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు. కాగా, తెలంగాణ ప్రజా పాలన పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అదాలత్ సెంటర్లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలను వుంచి... తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.

జనగామ జిల్లా గ్రంథాలయంలో..

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్ర గ్రంథాలయం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంథ్రాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు జాతీయ పతాక ఆవిష్కరించి అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్, గ్రంథాలయ సిబ్బందితో పాటు పాఠకులు పాల్గొన్నారు .

బచ్చన్నపేట కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

బచ్చనపేట, మన చౌరాస్తా : సెప్టెంబర్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోదూరి మహాత్మ చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందజేసి పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్, బాలకిషన్, గుట్ట డైరెక్టర్స్రావు రామకృష్ణ,కూరాకుల రవి ,కృష్ణవేణి, బాలమణి, దాచేపల్లి రాజయ్య, నీల మల్లేష్, హరినాథ్, సుధాకర్, కర్ణాకర్, మల్లయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మన చరిత్రను వక్రీకరిస్తున్నరు

సీపీఎం జాతీయ కార్యదర్శి ఎం.ఏ బేబీ

జనగామ, మన చౌరాస్తా : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరింస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నీలదీయాలని సీపీఎం జాతీయ కార్యదర్శి ఎం.ఏ బేబీ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరుల సంస్మరణ ఉత్సవాల ముగింపు సభకు బేబీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ కార్యదర్శికి పట్టణంలోని కళ్లెం కమాన్ వద్ద పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి బతుకమ్మ, కోలాటం ఆటలతో డప్పు కళాకారుల కోలాహలం మధ్య పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రెస్టన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బేబీ మాట్లాడుతూ 1871 ప్రాన్స్ లో పారిస్ కమ్యూన్ ఉద్యమంలో కార్మికులు తమ హక్కుల కోసం 70 రోజులపాటు పోరాటం చేస్తే తెలంగాణలో 1946- 51 వరకు అంటే 5 సంవత్సరాలు నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 3 వేల గ్రామాలు పాల్గొన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 10 లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4 వేల కార్యకర్తలు చనిపోయారు. ఈపోరాట ఫలితంగా భూసంస్కరణల చట్టం తెలంగాణలో అమలుకు వచ్చిందన్నారు. 1957లో కేరళలో భూసంస్కరణ చట్టం కోసం ఉద్యమం ముందుకు వచ్చిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణలో విమోచన పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. వారిని ప్రజలు నిలదీయాలన్నారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో తెలంగాణ ప్రాంతం కీలక భూమిక పోషించిందని ఈ నేపథ్యంలో సాయుధ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా పోరాట యోధులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి విట్టల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బూడిది గోపి, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమన్న, బొట్ల

శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, భూక్యా చందు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చనపేట, మన చౌరాస్తా : బచ్చనపేట మండలం చిన్నరామన్ చర్ల గ్రామానికి చెందిన జేరిపోతుల నర్సింహులు ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతూ గత కొన్ని రోజుల కింద మృతి చెందాడు. ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ ఎం.డి ఖలీలా బేగం అజామ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి రూ.5 వేలను ఆర్థిక సాయంగా అందించినారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి కరుణాకర్ రెడ్డి,వంగ మల్లారెడ్డి, బుసుగంపల చంద్ర గౌడ్, దొమ్మాట సిద్ధులు, బెజగం మహేష్, గాదపాక ఎల్లయ్య, కంత్రి పోశయ్య, లాజర్, గాదపాక నర్సయ్య, కొమ్మరాజుల కిష్టయ్య, దొమ్మాట కరుణాకర్, గందమల్ల ఉప్పలయ్య పాల్గొన్నారు.

కొత్తకొండలో ప్రత్యేక పూజలు

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం నాడు కొత్తకొండ వీరభద్ర స్వామి సన్నిధిలో ప్రత్యేక అర్చన, అభిషేక కార్యక్రమాలను నిర్వహించి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు, యువ మోర్చా ఆధ్వర్యంలో ఎల్కాతుర్తి లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా నాయకులు ఉష కోయిల కిషన్, చిదురాల రమేష్, దొంగల వేణు, మహిళా నాయకురాలు అంబీర్ కవిత, గుండెల్లి సదానందం, కంకల సదానందం, దొంగల రాణా ప్రతాప్, బొజ్జపురి పృథ్వీరాజ్, కాలేరు వికాస్, ముద్దసాని వీరన్న, అలుగు భాస్కర్, సింగం రాజేందర్, బోడ రమేష్, గుత్తుల జశ్వంత్, కుర్రే ప్రశాంత్, కుర్రె అంజి, అబ్బర్ బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ముంచుతున్న కేంద్రం

- **విదేశీ పత్తి దిగుమతిని నిలిపివేయాలి**
- **బోథ్ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి**



ఆదిలాబాద్, మన చౌరాస్తా : బీజేపీ ప్రభుత్వం అదిలాబాద్ జిల్లా పత్తి రైతాంగంపై శరగాతం విధించిందని, దీనివల్ల పత్తి రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోతారని వ్యవసాయం దెబ్బతింటుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు బోథ్ మండలంలో వర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలిస్తూ ములిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా యూరియా కొరత, వర్షాకాలం ప్రారంభంలో అనావృష్టి, పంట పూతాకాయ దశలో అతివృష్టి వల్ల, వరదల వల్ల రైతాంగం నష్టంలో ఉన్న సమయంలో విదేశీ పత్తి దిగుమతి సుంకాన్ని ఎత్తివేసి దేశీయ పత్తికి గిరాకీ లేకుండా చేయడం రైతాంగం నడ్డి విరవడమే అవుతుందన్నారు. అదిలాబాద్ జిల్లాలో పీఎం ఆశా పథకం కింద పిడిపిఎస్ విధానం ద్వారా కొనుగోలు చేపట్టడం వెనుకబడిన జిల్లాలో పంట రిజిస్ట్రేషన్, పారదర్శక వేలం, ప్రత్యక్ష చెల్లింపులు సాధ్యం కాక రైతుల నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విధానాన్ని ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టకుండా ఉండాలని రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఏసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, ఆత్మ డైరెక్టర్ మడావి గంగారం, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజశేఖర్, అచ్చుతానంద రెడ్డి, గోజల భోజ రెడ్డి, సుదర్శన్, స్వామి పాల్గొన్నారు.

మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎంపీ కావ్య

హనుమకొండ, మన చౌరాస్తా : లష్కర్ సింగారం లోని యూపీహెచ్‌సీలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను పరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ డా.కడియం కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్‌అప్పయ్య, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

19న మెగా జాబ్ మేళా

హనుమకొండ, మన చౌరాస్తా : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం బుధవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కంపెనీలు కళాశాలకు వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఇది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ కళాశాలలోని ప్లేస్మెంట్ సెల్, ఫిజిక్స్ విభాగం సహకారంతో ఉద్యోగ కల్పన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఉపాధి కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్, ఫిజిక్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ వరలక్ష్మి, నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు సందీప్ కుమార్, సతీష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి : మహేశ్

కొమరవెల్లి, మన చౌరాస్తా: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షల అపకతపకలపై ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేశ్ అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. జాబ్ క్యాలెండర్ తక్షణం ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జీవో నెంబరు 29 ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి వహించిన టిజిపిఎస్సీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా పరీక్షలు నిర్వహించి నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 అభ్యర్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పి హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు

చేర్యాల, మన చౌరాస్తా : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను చేర్యాల మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవ్ గౌడ్ మరియు పట్టణ అధ్యక్షుడు కర్క తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోట బాలరాజ్, సిద్ధి లింగం, మనీష్ నాయకులు కొట్టే చంద్రమౌళి, ఆకుల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

జనగామ, మన చౌరాస్తా : శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి యజ్ఞోప మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జనగామ పట్టణంలోని పాత బీట్ బజార్లో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వలబోజు చక్రపాణి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి సరాబులు ఆంజనేయులు, కోశాధికారి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కందుకూరు సంతోష్ కుమార్, సహాయ కార్యదర్శి పోత్తకనూరి కనకాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర గౌరవ సలహాదారుడు నారోజు రామేశ్వరచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగేష్ కుమార్, వలబోజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్‌లో...

జనగామ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేశ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బెన్షా లోమ్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విశ్వకర్మ దైవిక శిల్పి అని, దేవతల కోసం ఆయుధాలు, నగరాలు, రథాలను సృష్టించిన సృజనాత్మకత వ్యక్తి అని, చేతి వృత్తుల ప్రాచుర్యంలోకి తేవాలని, శ్రేయస్సు కోసం పనిముట్లు, యంత్రాలు తయారు చేసి కళాకారుల ప్రాముఖ్యత గుర్తించేందుకు పాటుబడినట్లు తెలిపారు.

కార్యక్రమంలో జడ్పీ సి.ఇ.ఓ మాధురీ షా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండేరి చేతన్ నితిన్, జిల్లా విశ్వబ్రాహ్మణ కుల సంఘం అధ్యక్షుడు రామేశ్వరచారి , రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కుల మహిళా సంఘం ఉపాధ్యక్షులు గంగాభవానీ, జనగామ పట్టణ వడ్రంగి సంఘం అధ్యక్షులు సాంబయ్య, జనగామ పట్టణ కార్పెంటర్స్ సంఘం ఉపాధ్యకులు సిద్దిరాములు, జిల్లా ఏఎంసీ చైర్మన్ శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

జనగామ, మన చౌరాస్తా : రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న జనగామ పట్టణంలోని 14వ వార్డు అంబేద్కర్ నగర్లోని జెడ్పీపీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేష్ బాబును బుధవారం ఘనంగా సన్మానించారు. జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల కృషివల్లే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలమవుతుందన్నారు. పాఠశాలకు చెందిన టీచర్లు టి. జ్యోతి, జె.వాణి, ఎ.అరుణ జ్యోతి, వి.సంతోష్‌కుమార్‌ను కూడా అభినందించారు. కార్యక్రమంలో గన్ను కార్తిక్, వేణు గౌడ్, భాగ్యలక్ష్మి, బింగి విజయ, సుజాత, మనోజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మహిళా నాయకురాలు మౌనిక

- తీన్మార్ మల్లన్న పార్టీలో చేరిక

జనగామ, మన చౌరాస్తా : కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మహిళా నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ఈ తెలంగాణ గడ్డమీద ఎన్నో ఉద్యమాలు పురుడు పోసుకున్నాయని, భూమి కోసమే కావచ్చు, భుక్తి కోసమే కావచ్చు, విముక్తి కోసమే కావచ్చు, రాష్ట్ర సాధన కోసమే కావచ్చు.. వచ్చిన ప్రతి ఉద్యమం ఈ గడ్డమీద విరజిల్లడంలో మెజార్టీ జనాభా కలిగిన బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ ప్రజలదే ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. అయినప్పటికీ మన జాతుల జీవన ప్రమాణాలు ఇప్పటికీ మెరుగుప డలేదన్నారు. ఈ పార్టీలకు ఊడిగం చేసిన మన బతుకులు ఇట్లానే ఉంటాయని గమనించి, తెలంగాణ ప్రజల ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న మెజారిటీ ప్రజలైన మన బీసీ వర్గాలకు అధికారం దక్కాలి అనే సదుద్దేశంతో మన జాతుల మనుగడ కోసం, అధికారం, ఆత్మ గౌరవం, వాటా అనే సరికొత్త నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని (టీఆర్పీ) స్థాపించారని తెలిపారు. పార్టీ స్థాపించిన శుభ సందర్భంలో తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలంగా నమ్ముతూ ఆ పార్టీ చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్ వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరినట్టు ప్రకటించారు.

తెలంగాణ విమోచన దినోత్సవం

కొమురవెల్లి, మన చౌరాస్తా : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు దండ్యాల భిక్షపతి రెడ్డి బురుగోజు నాగరాజు ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి శ్రీనివాస్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి బుడిగే బాలమని ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య మద్దికుంట కరుణాకర్ మండల కార్యదర్శి కొంతం రాజు బూత్ అధ్యక్షులు స్వాములపల్లి బిక్షపతి కటకం అమరేందర్ చల్లారమణారెడ్డి ఆకుల పాండు మరియు బీజేవైఎం మండల అధ్యక్షుడు సనాది కరుణాకర్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నరేడ్ల నరేందర్ రెడ్డి అలాగే పబ్బోజు రాజు చారి శక్తికేంద్రం ప్రముఖ గొల్లపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు.